
మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట



నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

# తెలంగాణలో మళ్లీ వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే..

## మంత్రి నిరంజన్ రెడ్డి జ్యోష్యం

**గద్వాల, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** తెలంగాణలో మళ్లి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వ మే అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండండి. అండగా నేను ఉంటానని నిరంజన్ రెడ్డి భరోసా కల్పించారు. బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గద్వాల్ బిఆర్ఎస్ నాయకులకు మాజీ మంత్రి వర్యులు నిరంజన్‌రెడ్డి మనోధైర్యాన్ని నింపారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదివవారం గద్వాల్ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గ నాయకులు బబాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో నిరంజన్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా మల్దకల్ మండలంలో జరిగిన సమావేశంలో నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అనతికాలంలోనే వాగ్దానాలు నెరవేర్చలేక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల అగ్రహానికి గురైందన్నారు. సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహం..

**ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ విజయేంద్రబోయి**

**అట్టహాసంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ**




ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ విజయేంద్రిబోయి, ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 20 ప్రభాతవార్త :** క్రీడాకారులను ప్రోత్స హించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ మహబూబ్‌నగర్ పట్టణానికి చేరుకున్న సందర్భంగా – మిగతా4లో..

# ఇది ప్రజాప్రభుత్వం..

**నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్**

**మాయమాటల్లో పడి గ్రూప్ 1 అభ్యర్థులు మోసపోకండి**

**జిఓ నం.29 నిరుద్యోగులకు వ్యతిరేకం కాదు**

**మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి**




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 20 ప్రభాతవార్త :** తాము నిరుద్యోగులకు వ్యతిరేకం కాదని, మాయగాళ్ల మాటల్లో పడి గ్రూప్‌వన్ అభ్యర్థులు మోసపోవద్దని మహబూబ్‌నగర్ డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక నేరగాళ్లు కెటిఆర్, హరీష్‌రావు ఆడుతున్న నాటకాలు ఇకనైనా ఆపండని, నిరుద్యోగులతో వారి జీవితాలతో ఆడుకోకండని హితవు పలికారు. జిఒ నం 29 నిరుద్యోగులకు వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. మూసి అభివృద్ధికి ముఖ్యమంత్రి నాయకత్వంలో ముందుకు పోతుంటే అహంకారంతో ప్రవర్తిస్తున్న కెటిఆర్, ఆయన బృందానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మూసి పరివాహక ప్రాంతాల్లో ఉన్నవారు చిన్న వర్షం పడితే ఇంటినిండా నీళ్ల మళ్ళితే, ఏం చేయాలో తెలియని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మూసిని సుందరీకరిస్తుంటే జీర్ణించుకోని వారు ఈ పింకీలే అని ఫైరయ్యారు. కాబట్టి నిరుద్యోగ యువత నిరాశ చెందకుండా పరీక్ష కేంద్రాలకు వెళ్లి విజయవంతంగా పరీక్షలను పూర్తి చేసుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో లక్ష్మణ్ యాదవ్, ఎన్‌పి వెంకటేష్, ఫయాజ్, బండి మల్లేష్, రాములు, శ్రీనివాస్, కౌన్సిలర్లు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అమరులకు సెల్యూట్..

- విధి నిర్వహణలో ప్రాణాలర్పించింది ఎందరో..
- నేడు పోలీసు అమరుల దినోత్సవం
- ఉమ్మడి పాలమూరులో 39మంది అమరులు



పోలీస్ అమరువీరుల స్థూపం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** ఓ వైపు శాంతి భద్రతల పరిరక్షణ, మరోవైపు ప్రజా జీవన సంరక్షణ.. నేరాలను అదుపు చేస్తూ..విధ్వంసాలను నివారిస్తూ..ఎనీ టైం మేమున్నాం..అంటూ భరోసానిచ్చేది ఒక్క పోలీస్ మాత్రమే. నిరంతర పెట్రోలింగ్, అత్యవసర విధుల నిర్వహణ, సంఘటనలకు ప్రతిస్పందించడం, నేరాలను పరిశోధించడం, సాక్ష్యాలను సేకరించడం, అరెస్టులు చేయడం, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టడం, చట్టాన్ని అమలు చేయడం, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఎన్నో రకాల విధులను నిర్వర్తించడం వారి విధి నిర్వహణలో భాగానే. ఎన్నో సవాళ్లు, మరెన్నో ప్రతిఘటనలు..విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలను వదిలేస్తున్న ఎందరో త్యాగధనులను స్మరించుకుందాం..

**ఎందుకు జరుపుకొంటారంటే..**

పోలీస్ త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న వారి త్యాగాలకు గుర్తుగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకొంటారు. 1959 అక్టోబర్ 21న డీఎస్పీ కరమ్‌సింగ్ నేతృత్వంలో పంజాబ్‌కు చెందిన 21మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించగా సీఆర్‌పిఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో ధీటుగా పోరాడింది. ఆ పోరాటంలో ప్రాణాలను కోల్పోయిన జవాన్లకు నివాళులర్పిస్తూ వారి అమరత్వాన్ని స్మరిస్తూ ఈరోజు సంస్మరణ దినోత్సవంగా నిర్వహించడం ఆనవాయితీ.

**ఉమ్మడి పాలమూరులో..**

ఉమ్మడి పాలమూరులో ఎంతో మంది విధి నిర్వహణలో ప్రాణాలు వదిలారు. ఎస్పీ పరదేశినాయుడి ఘటన దేశవ్యాప్తంగా అందరినీ కలిచివేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పరిధిలో అప్పటి ఎస్పీ పరదేశీనాయుడు సంఘవిద్రోహ శక్తుల అమరుడు కావడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇలా మొన్నటి దాకా ఉమ్మడి పాలమూరులో సుమారు 39మందికిపై పోలీసులు ప్రాణాలు వదిలి అమరులయ్యారు. అక్టోబర్ 21న వారి – మిగతా4లో..

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకే యంగ్ ఇండియా

# సమీకృత గురుకులాలు...

- రానున్న విద్యాసంవత్సరానికి యంగ్ ఇండియా సమీకృత నిర్మాణ పనులు పూర్తి చేయాలి...
- నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌సభ్యులు మల్లురవి



యంగ్ ఇండియా సమీకృత నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన ఉచిత ఉన్నత విద్య అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామ శివారులోని సర్వే నెంబరు 816లో 25 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను శాసన మండలి సభ్యులు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, నాగర్‌కర్నూల్ జిల్లా ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి పరిశీలించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు చేపడుతున్న నిర్మాణ పనులను వివరాలను ఎమ్మెల్సీతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యం వ్యవసాయ రంగానికి అధికప్రాధాన్యం ఇస్తుందన్నారు. అన్ని కులాల విద్యార్థులు ఒకే దగ్గర చదువుకోవడానికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సుమారు 4వేల మంది విద్యార్థులు చదువుకునేలా వసతి గృహంతో పాటు పాఠశాల నిర్మాణ పనులను నాణ్యతతో కూడిన నిర్మాణ పనులను రానున్న విద్యసంవత్సరం వరకు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాలలోనే పునాది పడుతుందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 25 ఎకరాల స్థలంలో రూ.125కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనం రాష్ట్రంలోనే ఆదర్శ భవనంగా నాగర్‌కర్నూల్ భవనాన్ని తీర్చిదిద్దాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. శాసనమండలి సభ్యులు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గ విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించేందుకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నిర్మాణ పనుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపి

# ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

**గద్వాల, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేసి, ప్రతి వ్యక్తిని ఆర్థికంగా అభివృద్ధి పరిచాలన్నదే తన లక్ష్యమని నాగర్‌కర్నూల్ పార్లవమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక శాసనసభ్యులు కూచుకుల్ల రాజేశ్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు దేవ సహాయం, గద్వాల అదనపు కలెక్టర్ నర్సింగరావు, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల అధికారులు, బ్యాంకు అధికారులతో ఈనెల 22వ తేదిన నాగర్‌కర్నూల్ పట్టణంలో చేపట్టనున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అవగాహన సదస్సు పై నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లవమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక రకాల పథకాలను ప్రజలకు నిరుద్యోగ యువతి యువకులకు అందే విధంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాన్ని ఈనెల 22వ తేదిన నాగర్‌కర్నూల్ పట్టణంలోని తేజా కన్వెన్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ ఎంఎస్‌ఎంఈ వివిధ బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొంటారని, ప్రభుత్వాలు అందించే పలు పథకాలకు సంబంధించిన రుణాల మంజూరి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు లాంటి విషయాలను వివరిస్తారని తెలియజేశారు. నాగర్‌కర్నూల్ పార్లవమెంటు నియోజకవర్గం లోని వివిధ శాఖలకు చెందిన ఉన్నత అధికారులు ఈ అంశాలరె తమ శాఖ పరిధిలోని అధికారులకు తెలియజేసి ఆయా శాఖల యందు తమ పేర్లు నమోదు చేసుకున్న వారందరిని అవగాహన సదస్సుకు హాజరయ్యేలా చూడాలని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిసఉ్తున్న అన్ని రకాల పథకాలు ప్రజలకు వివరించాలని అధికారులు, బ్యాంకు అధికారులు, ఎంపీ సూచించారు. ప్రతి ఒక్కరు విద్య వైద్యానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి వ్యక్తికి అందాలనే ఉద్దేశంతోనే నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు నాగర్‌కర్నూల్ పట్టణంలో పెద్ద స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించడం చాలా సంతోషమని కలెక్టర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని తేజ కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వయం ఉపాధి సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని రకాల ప్రభుత్వ పథకాలు ప్రజలందరికి తెలిసేలా, వివిధ బ్యాంకులు అందించే రుణాలు, సబ్సిడీలు నిరుద్యోగ యువతి యువకులకు తెలిసేలా అవగాహన ఈ సదస్సు ద్వారా కలల్పించనున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఈ నెల 22వ తేదీన జరగబోయే స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన సదసఉ్సు వవిజయవంతం అయ్యేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జోనల్ అధికారి శ్రీనివాస్, సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ అవార్డు ఎన్జీవో అధ్యక్షుడు వెంకట్, నాగర్‌కర్నూల్ డిఆర్‌డిఏ చిన్న ఓబులేసు, డీఈఓ గోవిందరాజులు, బీసీ వెల్ఫేర్ జిల్లా అదధికారి రామ్‌లాల్, డిఆర్‌డిఓ ఉమాదేవి, ఎల్‌డిఎం శ్రీనివాసులు, కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ మైక్రోస్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ ప్రెసిడెంట్ నల్లబాబు, నాగర్‌కర్నూల్ , వనపర్తి, గద్వాల జిల్లాల బీసీ , ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖల ఆర్‌సిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఏదీ..?

- ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాల్సిందే
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



జడ్చర్లలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రైతు భరోసా రూ. 15 వేలు ఇవ్వాల్సిందేనని బిఆర్ఎస్ నాయకులు తేల్చి చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతు భరోసా ఈసారి లేనట్లే అనే వ్యాఖ్యలకు నిరసనగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధర్నా నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సిఎం రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ నినాదాలు చేశారు. రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్‌రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. **జడ్చర్లలో...** మాజీ మంత్రి, మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చర్లకోళ్ల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుబంధు ఎకరాకు కెసిఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు. మేము రూ.15వేలు ఇస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్కడ అని ప్రశ్నించారు. ఎకరాకు రూ. 7500లు ఇచ్చేందుకు పైసలు లేవా.. సాధ్యం కానీ హామీలు ఎందుకు ఇచ్చారు. రైతులను ఎందుకు మోసం చేశారని దుయ్యబట్టారు. ఎకరానికి రూ. 15 వేలు రైతుభరోసా ఇచ్చే వరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని తెలిసి చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా పోయినట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన వ్యాఖ్యలను నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్ల నియోజకవర్గం కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు.

# ఎంవిఎస్ కళాశాల స్వరూపం మార్చాలి..

**అందరూ ఏకమైనప్పుడే ఎంవిఎస్ కళాశాల అభివృద్ధి సాధ్యం**

**శాశ్వతంగా మౌలిక వసతులను కల్పించాలి**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**పూర్వపు విద్యార్థుల సన్నాహక సమావేశం**




మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 20 ప్రభాత వార్త :** అందరూ ఏకమైనప్పుడే ఎంవిఎస్ కళాశాల అభివృద్ధి సాధ్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభఉత్వ ఎంవిఎస్ కళాశాలలో జరిగిన పూర్వపు విద్యార్థుల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనకు భగవంతుడు ఒక మంచి అవకాశం ఇచ్చాడని, ఆ అవకాశం ఉపయోగించి కళాశాల అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు. 1965 నుండి2020 వరకు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరి పేరును, వారి ఫోన్ నంబర్‌లను సేకరించాలని, ఆ వివరాలను తనకు కూడా ఇవ్వాలని, ఇలా సేకరించిన వారిని ఒక ప్లాట్‌ఫాం మీదకు తెచ్చే ప్రయత్నంగా, ఏదైనా ఒకరోజు ఎంవీఎస్ కళాశాల పేరుతో ర్యాలీ నిర్వహిస్తే బాగుంటుందని, అటు ప్రజలలోను, ఈ కళాశాల చదివిన వారిలోను ఆసక్తి, మీడియా పరంగా మంచి ప్రచారం జరుగుతుందని ఆయన తెలిపారు. ఫిబ్రవరి లేదా మార్చి నెలలో జరుపుకునే 60 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని, పెద్దలు అందరూ కూర్చుని ఎప్పుడు ఏఏ పనులు చేయాలనే విషయాన్ని చర్చించి, ఒకరికొకరు పనులను విభజన చేసుకుని ముందుకు సాగాలని సూచిం చారు. 60 సంవత్సరాల సందర్భంగా నిర్వహిం చే ఉత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం నుండి కూడా ఫండ్ ఎక్కువ తెచ్చే ప్రయత్నం చేద్దామని, ఈ కళాశాలలో మంచి ఆడిటోరియం, అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని, భవిష్యత్తు తరాలకు ఒకమంచి వసతులతో కూడిన కళాశాలను అందించేందుకు అందరం కలిసి కృషి చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎస్.వినోద్‌కుమార్, కె.ఎస్ రవికుమార్, బుర్రి వెంకట్రామిరెడ్డి, పద్మావతి, ఎన్‌పి వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కె.రాజన్న ఎన్నిక


అధ్యక్షుడు కె రాజన్న

**అమరచింత అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడిజిల్లా నూతనకమిటీని కృష్ణవేణి చెరుకు రైతుల జనరల్ బాడీ సమావేశంలో ప్రకటించారు.కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా అమరచింత పట్టణానికి చెందిన కె రాజన్న ను జనరల్ బాడీ సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులుగా వానారెడ్డి ఎం వెంకటేశ్వర్ రెడ్డి, సంజీవరెడ్డి ప్రధాన కార్యదర్శిగా జి రవి ,సహాయ కార్యదర్శి శివుడు, కె నారాయణ, రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి చంద్రసేనారెడ్డి ,సలహాదారులుగా సిహెచ్ రామ చందర్ ,కె నరసింహ, ఆంజనేయులు, వెంకటేశ్వర్ రెడ్డి, నాగేందర్ ,శాలిమియా రంగారెడ్డి వీరన్న ,బి రాజు, వెంకటేష్ ,భగవంతు ,మహేంద్ర చారి ,అరుణ్ కుమార్, తిరుపతయ్య ,రవీందర్ ,సుధాకర్ రెడ్డి, పి రవి, ధనంజయ ,రామకృష్ణారెడ్డి, యుగేందర్ రెడ్డి, నంగి శ్రీకాంత్ ,వెంకటేశాచారి జిల్లా కమిటీ లో ఉన్నారు.

## రైతు భరోసా కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

**గోపాల్ పేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** గోపాల్ పేట మండలం కేంద్రంలో బీ ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేసి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లెద్దుల బాలరాజు మాట్లాడుతూ అధికారం కోసం రైతు భరోసా రూ.15,000 ఇస్తానని మాయ మాటలు చెప్పి, తీరా గద్దెనెక్కాక రైతు భరోసాను పక్కనబెట్టిన రేవంత్ సర్కార్ను దుయ్యబట్టారు. వానాకాలం అయిపోతున్నా... రైతుల ఆశలు అడియాశలే అయ్యాయి అని, రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం ఇవ్వకుండా అన్నదాతల నట్టేట ముంచిన రేవంత్ సర్కార్పై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, టౌన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, జహంగీర్, మతిన్, మన్యం నాయక్, శరత్ బాబు, వడ్డేమాన్ రవి, గాజుల శ్రీనివాసులు, ఎద్దుల గోపాల్, బుద్ధారం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీ ఆర్ ఎస్ కార్యకర్తలు

## బిజినపల్లి ఎస్సైగా శ్రీనివాస్




**బిజినపల్లి,అక్టోబరు 20 ప్రభాతవార్త :** శాంతి భద్రతలకు ఎవరైనా భంగం కలిగిస్తే ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరిస్తామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై కె. శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బిజినపల్లి ఎస్సైగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు సాగుతానని మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లా అండ్ ఆర్డర్‌పై ప్రత్యేకంగా నిఘా ఉంచడం జరుగుతుందని చోరీట నియంత్రణకు, జూదం, పేకాట, కోడిపందాలు తదితరాల నియంత్రణపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని తెలిపారు. నాటుసారా తయారీ, అమ్మకాలు జరగకుండా గట్టి జాగ్రత్తలు వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు సిబ్బంది తనకు చేదోడుగా నిలిచి స్టేషన్‌కు మంచి పేరు తీసుకొద్దామన్నారు.

## నూతన పెబ్బేరు మండల గౌడ సంఘ కమిటీ

**పెబ్బేరు అక్టోబర్ 20 ప్రభాతవార్త :** పెబ్బేరు గౌడ సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా జై గౌడ సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ వివిధ జిల్లా విభాగాల నాయకులు పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ జిల్లా నాయకులు రామన్ గౌడు మాజీ మండల ప్రెసిడెంట్ రాజశేఖర గౌడ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సాయిరాం ఫంక్షన్ హాల్ లో దాదాపు 500 మంది సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మండల జై గౌడ సంఘం అధ్యక్షునిగా పెంచికలపాడు శ్రీనివాసులు గౌడ్‌ని ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కార్యనిర్వహణ అధ్యక్షుడిగా నరసింహ గౌడ్ ఉపాధ్యక్షులుగా ఉమేష్ గౌడ్, రమేష్ గౌడ్ ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా యూత్ అధ్యక్షునిగా సాయి గౌడ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిద జిల్లా గౌడ సంఘం నాయకులు మండల గౌడ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘ నాయకులు ఎస్ రామన్ గౌడు,వినోద్ గౌడ్, శేఖర్ గౌడ్, డైరెక్టర్ రామన్ గౌడు వివిధ గ్రామాల నుంచి గౌడ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.


ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కమిటీ

## రైతు భరోసా పథకం అమలు చేయాలి: బిఆర్ఎస్

**వీపనగండ్ల అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ వానకాలం సీజన్ రైతు భరోసా డబ్బులు వేస్త లేమని చెప్పడానికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపుమేరకు వీపనగండ్ల మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ వీపనగండ్ల మండలఅధ్యక్షుడు కాటమోని సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ తూముకుంట సొసైటీ సింగల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ మండల రైతు సమన్వయసమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య , సాయిబాబా ,కురుమయ్య ,రామేశ్వరరావు ,వేణుమాధవరెడ్డి, టీ జనార్ధన్ రెడ్డి, మహేష్, సి రాజు రైతులు వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.


సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలు

## సైక్లింగ్ పోటీలు ప్రారంభం

**మక్తల్,అక్టోబరు 20 ప్రభాతవార్త :** జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ మిని స్టేడియం గ్రౌండ్‌లో నారాయణపేట జిల్లాస్థాయి రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలను జిల్లా అధ్యక్షుడు తాన్‌సింగ్, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ప్రారంభించారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి 250 మంది బాల, బాలికలు పాల్గొనగా వారికి 10 కి.మీ. మేర పలు విభాగాల్లో రోడ్డు స్పీడ్‌సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలను వచ్చే నెల 4 నుండి 6 వరకు జనగామ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు పంపుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో అమ్రేష్, దామోదర్, రమేష్,సౌమ్య, రేణుక, పుష్పలత, ప్రసన్నకుమారి, మీనాకుమారి, స్వరూప, వేదవతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.


సైక్లింగ్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

# ప్రజల సంపదను దోపీడి చేస్తున్న రాజకీయ పార్టీలు..

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



సిపిఎం పార్టీ మండల మహాసభలో మాట్లాడుతున్న జాన్ వెస్లీ


సభకు హాజరైన ప్రతినిధులు

**వీపనగండ్ల అక్టోబర్ 20 ప్రభాతవార్త :** రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజల సంపదను దోపీడీ చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ విమర్శించారు. ఆదివారం నాడు సిపిఎం పార్టీ ఏడవ మండల మహాసభలు గోపాల్దిన్నె గ్రామంలో జరుగుతున్నాయి దానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఇందులో ఆయన రాజకీయ రిపోర్టు ఇస్తూ మూసీ నది ప్రక్షాళన అనే అంశాన్ని తీసుకువచ్చి దాని చుట్టే పార్టీల రాజకీయాలు తిరుగుతున్నాయని ఆయన విమర్శించారు. ఇటు కాంగ్రెస్ పార్టీ అటు బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తుకొని పోస్తున్నాయి తప్ప దానికి శాశ్వత పరిష్కారం లేకపోగా పేదల ఇండ్లను ప్రభుత్వం కూల్చి వేసే విధానం ఏదైతే ఉన్నదో దాన్ని ఆలోచన చేయాలని పేదలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 2 లక్షల రైతు రుణమాఫీ రైతుబంధు అంశాలతో పాటు వివిధ సమస్యలు రాష్ట్రంలో పరిష్కారానికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల అమలు పథకాన్ని ప్రజలు వివరించడం జరిగిందని వాటిని అమలు చేయడంలో జాప్యం చేస్తుందని ఆయన విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో కులగనన చేస్తామని చెబుతున్నప్పటికి అది ఆచరణలో జరపడం లేదు అని ప్రజల కనుగుణంగా పరిపాలన కొనసాగడం లేదని అప్రజ స్వామిక విధానాన్ని ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని ఆయన విమర్శించారు. కేంద్రంలో బిజెపి కొనసాగిస్తున్నాయని ఆయన విమర్శించారు. కేంద్రంలో బిజెపి కొనసాగుతున్న ప్రజాసామిక విధానాలు సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని ఆయన తెలిపారు. మూసి నది చుట్టూ రాష్ట్రంలో రాజకీయాలు నడుస్తున్నాయని నదీ ప్రక్షాళనకు సిపిఎం కు అభ్యంతరం లేదు అని అయితే పేదలకు శాశ్వత పరిష్కారం చూపించకపోవడమే అభ్యంతరమని ఆయన అన్నారు. గ్రూప్ వన్ అభ్యర్థులకు ఒక భరోసాను ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు చదువుకున్న విద్యార్థులకు జాబు క్యాలేండర్ ప్రకటించడం సంతోషించ దగ్గ విషయమని ఆయన అన్నారు. మండ్ల కృష్ణయ్య, కాంతమ్మ, అధ్యక్షతన జరగగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొడ్ల బాల్‌రెడ్డి మాసభ నివేదిక ప్రతినిధులకు ప్రవేశపెట్టారు. దీనికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తూముకుంట భాస్కర్ రెడ్డి సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అన్వేషాచారి ఆ పార్టీ నాయకులు రామచంద్రయ్య గౌడు జిల్లా కమిటీ సభ్యులు మహబూబ్ బాషా తో పాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని కొన్ని సమస్యలపై తీర్మానం చేసి పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**అమరచింత అక్టోబర్ 20 ప్రభాతవార్త:**ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరాకు 15000 రైతు భరోసా చేస్తానని ఆశ చూపి రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు బుద్ధి చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ ఆత్మకూర్ మార్కెట్ మాజీ చైర్మన్ ఎస్ ఏ రాజు టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజ్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ రైతు విధానాలకు వ్యతిరేకంగా ఆదివారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండులో ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆరు గ్యారెంటీలుగా హామీ ఇచ్చిన ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందినవారన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు రుణమాఫీ కాలేకపోతున్నా రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని రేషన్ కార్డు సాకుతో రైతులను కాంగ్రెస్ ప్రభు త్వం మోసం చేసిందని వారు విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బిఎస్ రాజకుమార్ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


అమరచింత బస్టాండ్‌లో టిఆర్ఎస్ ధర్నాలో మాట్లాడుతున్న నాయకులు

# రైతు భరోసా ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని వదలం...

**ఆత్మకూరు అక్టోబర్ 20 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సమయంలో రైతులకు రైతు భరోసా రూపంలో 15 వేల రూపాయలు చెల్లిస్తామంటూ ఇచ్చిన హామీని అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని వదలబోమని టిఆర్ఎస్ ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మండల పరిషత్ అధ్యక్షులు బి శ్రీనివాసులు తదితరులు వెల్లడించారు. టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు రైతు సమస్యలపై నిరసనలు చేపట్టాలంటూ పిలుపునివ్వడంతో ఆదివారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో వివిధ గ్రామాలను తరలివచ్చిన పెద్ద ఎత్తున రైతులు రాస్తారోకోని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతుల నడ్డి విరుస్తుందని ఎకరాకు 500 రూపాయలతో బోనస్ చెల్లిస్తామంటూ గత రవి సీజన్లో రైతులను నిలువునా దోచిందని కౌలు రైతులకు కూడా 12 వేల రూపాయలు చెల్లిస్తామంటూ అమలు గాని హామీలను గుర్తించి ప్రస్తుం రైతులను తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తుందని వారు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. వర్షాకాల పంటలు చేతికిస్తున్నప్పటికి ఇప్పటివరకు కనీసం వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. సాధన సభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రాస్తారోకో నిర్వహించడంతో ఆత్మకూర్ ,మహబూబ్‌నగర్ ,ఆత్మకూరు ,వనపర్తి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వీరేశలింగం, భీమన్న, రియాజలీ ,ఆసిన్ ,వెంకటేష్ ,కృష్ణయ్య తదితరులతో పాటుగా పలువురు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన దిష్టిబొమ్మ దగ్ధం

**పెబ్బేరు అక్టోబర్ 20 ప్రభాతవార్త :** పేబ్బేరు పట్టణంలో బిఆర్ఎస్ పట్టణ మండల పార్టీ ఆధ్వర్యంలో నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు అధికరం కోసం రైతు భరోసా రూ. 15,000 ఇస్తానని మాయ మాటలు చెప్పి, తీరా గద్దెనెక్కి రైతు భరోసాను పక్కనబెట్టేసిన రేవంత్ సర్కార్.వానాకాలం అయిపోతున్నా రైతు భరోసా వేస్తారని ఎదురుచూసే రైతుల ఆశలు అడియాశలే అయ్యాయి. రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం ఇవ్వకుండ అన్నదాతల నట్టేట ముంచిన రేవంత్ సర్కార్ పై కన్నెర్ర చేసిన పెబ్బేర్ బిఆర్ఎస్ శ్రేణులు కార్యక్రమంలో పెబ్బేర్ మండల పట్టణ అద్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ కరుణ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రె స్వామి మాజీ జడ్ పి టి సి పద్మ వెంకటేష్, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, పార్వతి, గోపి బాబు, మేకల సుమతీ ఎల్లయ్య, హరిశంకర్ నాయుడు, విశ్వరూపం, వడ్డె ఈశ్వర్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు మధు, జూదం వెంకటేష్, ఎంకటన్నా, పాతపల్లి గోవిందు, యాదగిరి బాలస్వామి రామ చంద్రయ్య మేకల గోవింద్ బాలమ్మ రామన్ గౌడ్, మొగులన్న పరమేశ్ వెంకటేష్ గౌడ్ సందీప్ వేణు రెడ్డి వెంకటేష్ గౌడ్ సందీప్ వేణు రెడ్డి వెంకటన్న వీరస్వామి శేఖర్ గౌడ్, పరుశురాముడు, శీను, మధు తదితరులు పాల్గొన్నారు.


సుభాష్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు

## భక్తి శ్రద్ధలతో వట్టెం వెంకన్న

# పవిత్రోత్సవాలు..

### హరినామ స్మరణతో మార్మోగిన వట్టెం కొండ

**బిజినపల్లి,అక్టోబరు 20 ప్రభాతవార్త :** వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పవిత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో హరినామ స్మరణ మధ్య కొనసాగాయి. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య కొండపై వెలసిన వెంకన్నస్వామి ఆలయంలో సంవత్సర పర్యంతము అర్చకుల, ధర్మకర్తల, భక్తుల ద్వారా గాని ఏదైనా దోషము జరిగినట్లయితే ప్రాయశ్చిత్తం కోసము పవిత్రోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు వివరించారు. పవిత్రోత్సవాల్లో ఆదివారం మహాపూర్ణాహుతి, స్వామివారి మూలవిరాట్ అభిషేకము, పవిత్రమాల ప్రధానంతో ముగిసింది. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త సందడి ప్రతాపరెడ్డి, వ్యవస్థాపక సభ్యులు కొర్రా చంద్రారెడ్డి, సందడి దేవేందర్‌రెడ్డి, అనంత నరసింహారెడ్డి, వాస ఈశ్వరయ్య, మిడిదొడ్డి బుచ్చయ్య, హకీం విశ్వప్రసాద్, పోలరాము, బండారు రాజశేఖర్, అన్నపురెడ్డి శ్రీరామ్‌రెడ్డి, గుబ్బ సత్యనారాయణ, కోర్తా జక్పాల్‌రెడ్డి, వి. బాలకిష్టారెడ్డి, ఎస్సై శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.


స్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు


పవిత్రోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు


స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

## దోలారోహణలో మాజీ ఎమ్మెల్యే ఆల..


దోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, అక్టోబర్20,ప్రభాతవార్త:**భూత్పూర్ మండల బీఆర్ఎస్ నాయకుడు,మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు మొల్గర నర్సింహులుగౌడ్ మనవడి దోలారోహణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంట భూత్పూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్ గౌడ్,మూష సాయిలు,మాజీ వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## నిందితుడి అరెస్టు రిమాండ్‌కు తరలింపు

**ఖిల్లాఘణపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** మండలం పరిధిలోని మానాజీపేట గ్రామానికి చెందిన భూతగాతల విషయంలో ఈనెల 8వ తారీఖున సతీష్ పై దాడి చేసి తీవ్రంగా కొట్టిన రెండవ నిందితుడు రాజనాల ఆంజనేయులు అదుపులోకి తీసుకుని ఆదివారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సురేష్ గౌడ్ తెలిపాడు.

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా దొడ్లబాల్ రెడ్డి ఎన్నిక

**వీపనగండ్ల అక్టోబర్ 20 ప్రభాతవార్త :** సిపిఎం పార్టీ వీపనగండ్ల మండల కార్యదర్శిగా దొడ్ల బాల్ రెడ్డి ని ఎంపిక చేశారు. సిపిఎం పార్టీ మండల ఏడవ మహాసభ గోపాల్దిన్నె గ్రామంలో నిర్వహించారు. ఈ మహాసభలో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం ఆయనను మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు. బాల్‌రెడ్డి ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పనిచేసే విద్యార్థి దశలో అనేక పోరాటాలను నిర్వహించినటువంటి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకొని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ బలోపేతానికి కృషి చేసినటువంటి వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది జిల్లాలు విడుపడిన సందర్భంగా వనపర్తి జిల్లాకు ఆయన రావడం జరిగింది. అనంతరం వనపర్తి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడిగా పనిచేస్తూ సొంత మండలమైన వీపనగండ్ల మండల కార్యదర్శిగా బాధ్యతలు గతంలో నిర్వహించారు. తిరిగి ఈ మహాసభలో ఆయనకు కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.


దొడ్ల బాల్‌రెడ్డి

## నేడు వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వెల్దండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు పీఎసీఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలో సోమవారం ఉదయం 10.30గంటలకు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నారని, ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వకలయి



**అయిజ అక్టోబర్ 20 ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు దాదాపు 22 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు కష్టసుఖాలు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి అనుభూతులను పంచుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి హెచ్ఎం, ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘకాలం తర్వాత వారంతా స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఒకే చోట కలయిక తమలో చెప్పలేనంత అనుభూతి కలిగిందని పలువురు అభిప్రాయపడ్డారు. పూర్వ విద్యార్థుల్లో పొలిటికల్, పోలీసు, బ్యాంక్, ఉపాధ్యాయులు, ఆర్మీ తదితర ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడిన వారు ఉన్నారు. పూర్వ విద్యార్థుల్లో చాలామంది బెంగుళూర్ , హైదరాబాద్ తదితర దూర ప్రాంతాల నుంచి వచ్చారని భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్‌రెడ్డి అన్నారు.

## రైతు భరోసా ఎగవేతపై రైతులకు మద్దతుగా

# బిఆర్ఎస్ నిరసన



నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు

**దేవరకద్ర,అక్టోబరు 20 ప్రభాతవార్త :** రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు అన్నిమండల కేంద్రాల్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎకరానికి రూ. 15 వేల రైతుభరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరును ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు సూచిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం దేవరకద్ర మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం చెబుతున్నారన్నా కెసిఆర్ మాటలను రేవంత్‌రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందన్నారు. వానాకాలం పంట సీజన్‌కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. రేపు మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేతులెత్తేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగాని తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేది లేదు. సబ్ కమిటీ, గైడ్‌లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు మిమ్మల్ని వదిలిపెట్టరు. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్‌కు వారి ఉసురు తగలక తప్పదని, రైతు భరోసాకు డబ్బులు లేకపోవడంతోనే సబ్ కమిటి అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారన్నారు. కెసిఆర్ పదివేల ముష్టి వేస్తున్నాడు. మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిపాయి ఎక్కడ. పేదల ఇండ్లను, జీవితాలను పడగొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా? మీరు చెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500లు ఇచ్చేందుకు పైసలు లేవా? పచ్చి అబద్ధాలు, మోసాలతో రైతులను దగా చేశారన్నారు. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజా ప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని అసమర్థ కాంగ్రెస్‌ను నిలదీశారు. రైతులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్‌ను వదిలేది లేదని తేల్చి చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్ యాదవ్, పిఎసిఎస్ ఛైర్మన్‌లు ఎన్.నరెందర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ దొబ్బలి ఆంజనేయులు, రైతు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, పట్టణ అధ్యక్షులు మున్నూరు బాల్‌రాజ్, మాజీ సర్పంచ్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, వెంకటయ్య, భాస్కర్‌రెడ్డి, నాయకులు అంబేద్కర్, పురెందర్, కెంగూరి యాదయ్య, తిరుపతిరెడ్డి, రవితేజ, భార్గవ్,అజ్జు, కృష్ణ,ఆర్ఆర్ఆర్ రాజేశ్వర్‌రెడ్డి, తిరుపతయ్య, బీసు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణరెడ్డి, మెకానిక్ అంజి, బాల్‌రాజు, వెంకట్‌రెడ్డి, జెట్టిరాజు, కటిక శేఖర్, టివి మజర్, కొండల్, బాలు, వాసు, నాగరాజు, గిద్దె రాము, మండలంలోని ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రైతు మహాసభ ధర్నా విజయవంతం

### మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



నిరసన తెలియజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**మక్తల్ టౌన్,అక్టోబరు 20 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చే రైతుబంధు రూ. 10 వేలు రైతులకు ఏ మాత్రం సరిపోవడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామని మాయమాటలు చెప్పి రైతుల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని అదేవిధంగా రైతు భరోసా ఉన్నట్లా, లేనట్లా ఏదో విషయాన్ని రైతులకు తెలియజేయాల్సిన అవసరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మక్తల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మక్తల్ మండల టౌన్ అధ్యక్షులు చిన్నహనుమంతు నేతృత్వంలో మండల కేంద్రంలో నిరసన చేపట్టి, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాజుల ఆశిరెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ నరసింహగౌడ్, రాజేష్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్త, మండల అధ్యక్షులు మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్ అన్వర్, రాములు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రైతులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాను విడుదల చేయాలని రాస్తారోకో...



రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**వెల్దండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు భరోసాను వెంటే అమలు చేయాలని కోరుతూ రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సీఎం కేసీఆర్ రైతు భరోసాను సకాలంలో విడుదల చేసి అన్ని విధాలుగా ఆదుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు సకాలంలో డబ్బులు అందించక రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, చల్లా మధుసూదన్‌రెడ్డి, జ్యోతి నిరంజన్, పిల్లి దేవేందర్, ప్రభాకర్, జంగిలి ఆనంద్, బాల్‌చెన్నయ్య, ప్రసాద్, శేఖర్, జహంగీర్, బాలకృష్ణ, లాలయ్య, శ్రీను, యాదయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## భైరాపూర్-కలకొండ బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** మండలంలోని భైరాపూర్ నుంచి మాడ్గుల మండలం కలకొండ గ్రామ వరకు బీటీ రోడ్డుకు అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులు ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బీటీ రోడ్డు సౌకర్యం లేక ఆమనగల్లు, హైదరాబాద్‌లకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో రోడ్డుపై కంకర వేసి వదిలేయడంతో చాలా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, బీటీ రోడ్డుగా మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో తలారి నర్సింహ్మా, మెండే మల్లేష్, పెద్ద జంగయ్య, గోరటి సాయి, గోల్సం రాములమ్మ, చంద్రమ్మ, ఎల్లమ్మ, ప్రసాద్, సత్యం, రవి, కోటయ్య, మహేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## శ్రావణిని సన్మానించిన ఎమ్మెల్యే



ప్రభుత్వ ఉద్యోగం సాధించిన శ్రావణిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి రూరల్ అక్టోబర్ 20 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ముకుంద రెడ్డి అరుణ దంపతుల కుమార్తె శ్రావణి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పబ్లిక్ హెల్త్ సెక్టార్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించుకుంటుంది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం వనపర్తిలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శ్రావణిని అభినందిస్తూ శాలువతో సన్మానించారు. కుటుంబ పరిస్థితులను సమన్వయం చేసుకుంటునే ఓపెన్ క్యాటగిరిలో ప్రభుత్వ ఉద్యోగం ను సాధించడం అభినందించదగ్గ విషయమని ఎమ్మెల్యే శ్రావణిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి, కుటుంబ సభ్యులు కరుణాకర్ రెడ్డి, ఆనందలక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల్ని నట్టేట ముంచిన కాంగ్రెస్ సర్కార్

### అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు, రైతుల నిరసన

### సీఎం దిష్టిబొమ్మ దగ్ధం, బిఆర్ఎస్ నాయకుల అరెస్టు




బిజనపల్లి పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకులు

**బిజినేపల్లి,అక్టోబరు 20 ప్రభాతవార్త :** రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన ప్రకటనతో బిఆర్ఎస్ నాయకులు, రైతులు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ ఎంపిపి పుప్పాల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రెండు సీజన్లలోనూ రైతులకు రైతుభరోసా కోసం ఎదురుచూపులు తప్పడం లేదన్నారు. ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంట సాగు కోసం గత ప్రభుత్వం రైతుబంధు పథకం కింద ఎకరాకు రూ. 10 వేలు రెండు విడతల్లో ఇచ్చేదని, అయితే అదే పథకాన్ని రైతు భరోసాగా మార్చి పంట పెట్టుబడి సాయంగా (ఖరీఫ్, రబీ సీజన్‌లో) ఎకరాకు రూ. 15 వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ అంతా ఊహించినట్లుగానే వానాకాలం రైతు భరోసాకు కాంగ్రెస్ సర్కారు ఎగనామం పెట్టిందన్నారు. పెట్టుబడి సాయంపై చేతులెత్తేసి రైతులకు మొండిచేయి చూపిందన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పులెందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 100 నెలలు అవుతున్నా ఇంకా ఏ పథకం అమల్లోకి రాలేదని విమర్శించారు. రైతు సంక్షేమమే తొలి ప్రాధాన్యతగా పాలన సాగించిన కెసిఆర్ ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాల అమలులో ఏనాడు వెనుకంజ వేయలేదు. సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుండగా కాసేపు బిఆర్ఎస్,పోలీసుల మధ్య తోపులాట జరిగింది. అనంతరం నాయకులను అరెస్టు చేసి పోలీసులు స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బత్తిని తిరుపతిరెడ్డి, శేఖర్‌రావు, బాలస్వామి, మహేశ్వర్‌రెడ్డి, రామునాయక్, తిరుపతిరెడ్డి, శంకర్‌గౌడ్, రవిందర్‌రెడ్డి, నరెందర్‌గౌడ్, పర్వతాలు, శ్రీను, లింబ్యానాయక్, నరసింహారెడ్డి, కురుమయ్య, జగదీష్ పాల్గొన్నారు.

## నిరంతర ఉపాధ్యాయుల సేవకై

## పిఆర్‌టియు టిఎస్ కార్యాలయ ప్రారంభం




జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్,అక్టోబరు 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. ఎల్లప్ప, జి.బాబుల ప్రోద్బలంతో, పట్టణ వాస్తవ్యులు డా. లక్ష్మీనారాయణ (సాయిరాం) సహకారంతో పిఆర్‌టియు టిఎస్ కార్యాలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. వేద పండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాదగిరి జనార్ధన్‌రెడ్డి, పల్లె వెంకట్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గ ఉపాధ్యాయులకు నిరంతరమైన సేవలను అందించడానికి పిఆర్‌టియు టిఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశమని జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఐదు దశాబ్దాలుగా రాష్ట్రంలో ఉపాధ్యాయుల సేవలో ముందుండి ఉపాధ్యాయులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎన్నో జీవోలను సాధించి పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పట్ల రాష్ట్ర తగు నిర్ణయం తీసుకుని ముందుకు పోతుందని విషయాన్ని గుర్తు చేస్తూ, రావలసిన డిఏ, పెండింగ్ బిల్లులు ఇతరత్రా సమస్యలు సాధించుకుంటామని అన్నారు. ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు అన్ని మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు వారితో ఎప్పటికి అప్పుడు అందుబాటులో ఉంటూ కావలసిన సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి అనిల్‌గౌడ్, మాజీ అధ్యక్షులు పటేల్ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ విధుర్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి పుట్టి మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, చింతకుంట రామ్ కిరణ్, మండల అసోసియేట్ ఆర్‌కె అశోక్, అధికార ప్రతినిధి డి.వెంకటేష్, గురురాజ్, మండల కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, అనుమప్పచారి, వెంకటరెడ్డి, వరుణ్‌కుమార్, రామన్‌గౌడ్, వీరేష్‌బాబు, అశోక్, ఎం. ఆంజనేయులు, బాల్‌రాజ్, ఎంఆర్ రాజేష్‌లతో పాటు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పెబ్బేరు హిందూ వాహిని ఆధ్వర్యంలో గంట పాటు నిరసన



నిరసన తెలుపుతున్న హింద వాహిని సభ్యులు

**పెబ్బేరు అక్టోబర్ 20 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో హిందూ వాహిని ఆధ్వర్యంలో ఆదివారం సుభాష్ చౌరస్తాలో గంట పాటు నిరసన తెలిపారు. సికింద్రాబాద్ లోని హిందువులు ఎంతో పవిత్రంగా పూజించే ముత్యాల అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి. హిందూ వాహిని వనపర్తి జిల్లా యువ వాహిని ప్రముఖ్ చింతకాలయ సురేష్,పట్టణ అధ్యక్షులు కంచ అంజి మాట్లాడుతూ తెలంగాణలోని రాష్ట్రం ప్రభుత్వం హిందువులపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని అని ఇతర మతస్థులకు ఇచ్చే గౌరవ మర్యాదలు హిందూ దేవాలయాల పైన కనీసం గౌరవం కానీ, రక్షణ కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదు హిందువులు ఎంతో పవిత్రంగా పూజించే ఈ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భాగ్యనగర్ లోని పలు చోట్ల వరుసగా ఆలయాల్లో ఉన్న విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు. మత సామరస్యానికి దెబ్బ తీయడానికి ఇవన్నీ చేసింది మరో మతానికి చెందిన వారు వీళ్ళందరినీ అరెస్టు చేసి శిక్ష వేయక మతిస్థిమితం లేదు అని కేసును నిర్వీర్యం చేస్తున్నారు. హిందువుల సహనాన్ని పరీక్షిస్తే చూస్తూ ఊరుకునేది లేదని దాన్ని నిఘా సంస్థలు కుట్రల వెనకాల ఏ శక్తి ఉన్నదో అని వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా యువ ప్రముఖ చింతకాయల సురేష్, రవితేజ నాయుడు, రాకేష్ కుమార్ గౌడ్, చందు నాయుడు, నవీన్ ,నరేష్, మల్లేష్, గౌని వేమారెడ్డి, కంచ ఆంజనేయులు, ఆర్టిస్టు వేణు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం..

**వనపర్తి టౌన్ అక్టోబర్ 20 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలోని కొత్తకోట రోడ్డులో ప్రమాదకరంగా ఉన్నటువంటి స్తంభాలను మార్చి కొత్త విద్యుత్తు స్తంభాల నిర్మాణము వాటిపై వైర్లు లాగడం కొరకు నేడు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు కేడిఆర్ పాలిటెక్నిక్ సబ్ స్టేషన్ నుండి పాలిటెక్నిక్ ఫీడర్‌లోని వల్లబ్ నగర్, కేడిఆర్ నగర్, రాంనగర్ కాలని, బసవన్న గడ్డ,బ్రహ్మంగారి వీధి కొంత భాగం, సుభాష్వాడ, పాత బస్టాండ్, రాజీవ్ చౌక్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, మున్సిపాలిటీ కార్యాలయం, బస్ డిపో రోడ్, గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్, శంకర్ గంజ్, నాగవరం క్రాస్ రోడ్ వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుంది. కావున పైన తెలిపిన ప్రాంతాలలోని గృహ వ్యాపార ,పారిశ్రామిక వినియోగదారులు సహకరించాలని వనపర్తి పట్టణ అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.రాజయ్య గౌడ్ తెలియజేశారు.

## హలో మాలా.. చలో నాగర్‌కర్నూల్ గోడ పత్రిక విడుదల




హలో మాలా.. చలో నాగర్‌కర్నూల్ గోడ పత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆదివారం హలో మాలా... చలో నాగర్‌కర్నూల్ మాలల ఆత్మగౌరవ సభ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జంగిలి ఆనంద్ మాట్లాడుతూ ఈ నెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించే హలో మాలా.. చలో నాగర్‌కర్నూల్ ఆత్మగౌరవ సభకు మాలలు అత్యధికంగా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. గోడ పత్రికను విడుదల చేసిన వారిలో మాజీ ఎంపీటీసీ రాములు, గోరటి కృపానందం, బాల్‌చెన్నయ్య, కూన పాండు, ప్రసాద్, ప్రవీణ్, బాలస్వామి, రవి, రాజు, శ్రీనివాస్, బాబు, రాములు, దేవదాస్ తదితరులు ఉన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివవేత

**ఇటిక్యాల,అక్టోబరు 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండపేట గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి ఇటిక్యాల పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా అనుమతులు లేకుండా తరలిస్తున్న రూ. 2 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. కొండపేట గ్రామ శివారులో ఒక ట్రాక్టర్ జాతీయ ఎర్రవల్లి చౌరస్తా హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో మరో ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## కోదండపురానికి ట్రైనీ కలెక్టర్ల రాక

**ఇటిక్యాల,అక్టోబరు 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోదండపురం గ్రామానికి సోమవారం నుండి 25వ తేదీ వరకు ఆ గ్రామంలో ట్రైనీ కలెక్టర్లు పర్యటించనున్నట్లు ఎంపిడిఓ మహ్మద్ హాజార్ మొహియుద్దిన్ తెలిపారు. ట్రైనింగ్‌లో భాగంగా 5 రోజుల పాటు గ్రామంలోనే బస చేయనున్నట్లు గ్రామస్తులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను గ్రామస్తులతో చర్చించనున్నట్లు ఎంపిడిఓ తెలిపారు.

## హర్యానా గవర్నర్‌ను కలిసి నామాజీ



హర్యానా గవర్నర్‌ను కలిసిన నామాజీ

**నారాయణపేట టౌన్,అక్టోబరు 20 ప్రభాతవార్త :** హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయను ఆదివారం బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావూ నామాజీ మర్యాద పూర్వకంగా చండీఘడ్ రాజ్‌భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా యోగక్షేమాలు పంచుకున్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహం..

**మొదటి పేజీ తరువాయి భాగం..**
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ విజయేంద్రబోయితో కలిసి ఆయన స్వాగతం పలికారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని స్టేడియం గ్రౌండ్ నుంచి మెట్టుగడ్డ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో వందలాది మంది యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీలో ఎస్పీ జానకి ధరావత్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కౌన్సిలర్ రామ్‌లక్ష్మణ్, క్రీడా ప్రాధికార సంస్థ సభ్యులు రతన్‌బోస్, గోకుల్ యాదవ్, సాయిబాబా, ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఎంపి వెంకటేష్, సెక్రటరీ కురుమూర్తి, జిల్లా యువజన క్రీడలఅధికారి శ్రీనివాస్, సూపరింటెండెంట్ రాజగోపాల్, కోర్సులో తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే , కలెక్టర్ , ఎస్పీ

## అమరులకు సెల్యూట్..

**మొదటి పేజీ తరువాయి భాగం..**
అమరత్వాన్ని స్మరిస్తూ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నారు.

**ఒత్తిడిలో పోలీస్..** రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజారక్షణలో భాగంగా పోలీసులు డ్యూటీకి అంకితం అవుతారు. రోజుల తరబడి కుటుంబ సభ్యులకు దూరంగా ఉండాల్సిందే, సెలవులలో ఉన్న కూడా అత్యవసర పరిస్థితులలో డ్యూటీ చేయక తప్పదు. అయితే పోలీస్ శాఖకు ప్రభుత్వం మరిన్ని సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉన్నది. విధి నిర్వహణలో ఆటంకాలు, పని ఒత్తిడి తగ్గించాల్సి ఉన్నది. సామాన్యుడు, సంపన్నుడు, ఆనందంగా సంతోషంగా ఎంతో సురక్షితంగా భరోసాగా బతుకుతున్నారంటే ఈ పోలీస్ వ్యవస్థ వల్లే అనే చెప్పవచ్చు.

**అమరుల త్యాగాలను స్మరించుకుందాం..**
శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలను చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకుందాం. ఈనెల 21నుంచి 31వరకు ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నాం. ఫ్లాగ్ డేను పురస్కరించుకొని సోమవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో కవాతు నిర్వహిస్తున్నాం. జిల్లా పోలీస్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరులకు నివాళులర్పిస్తాం. ఉదయం 9.15గంటలకు పోలీస్ హెడ్ క్వార్టర్ నుంచి మహబూబ్‌నగర్ వన్ టౌన్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. పోలీస్ అమరుల కుటుంబాలు హాజరై అమరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పిద్దాం. **– జానకీ ధరావత్, ఎస్పీ, మహబూబ్‌నగర్**



## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రి

**ఖిల్లాఘణపురం అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని టిఆర్ఎస్ నాయకుడు శరత్ అన్న కూతురు డోలరోహణం కార్యక్రమంలో ఆదివారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. దివ్యాంగులు లక్ష్మీ వెంకటేశ్వరమ్మలను వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వినియోగిస్తున్న స్కూటర్‌ని చూపిస్తూ గతంలో మీరు మాకు అందజేసిన స్కూటీతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పనులు చేసుకుంటున్నామని చూపించారు. అనంతరం ఇటీవల ఉద్యమకారుడు నల్లమద్ది రవీందర్ రెడ్డి గాయపడి ఇంటిలోనే విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని ఆయనను పరామర్శించారు. అనంతరం గోనెల రామచంద్రయ్య అన్న వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంబడి రాళ్ల కృష్ణయ్య, రాఘవేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, అంజన్ రెడ్డి ,బుర్ర రామకృష్ణ, చిన్న ఆంజనేయులు గౌడ్, పెద్ద ఆంజనేయులు గౌడ్, బండారు వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి

## పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరించుకుందాం

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట టౌన్, అక్టోబరు 20 ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుందామని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రజలకు పిలుపునిచ్చారు. అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ ఫ్లాగ్‌డేను నిర్వహిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ ప్రకటించారు. ఈ పోలీస్ ఫ్లాగ్‌డేను పురస్కరించుకుని తొలి రోజైన రేపు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించబడుతుందని, ఈ సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద వివిధ సంఘటనల్లో నక్సలైట్ల చేతుల్లో అమరులైన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు శోక్‌శస్త్ర పరేడ్‌ను జిల్లా అదనపు ఎస్పీ రియాజ్ ఆధ్వర్యంలో ఆర్ఐ నరసింహ పరేడ్ కమాండర్‌గా నిర్వహించబడుతుందని, కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా పరిధిలోని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్అమరవీరుల కుటుంబసభ్యులు హాజరై అమరవీరులకు నివాళులర్పించడం జరుగుతుందని పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుండి ఎస్పీ కార్యాలయం వరకు పోలీస్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ కవాతులో వివిధ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొంటారు.


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## జడ్చర్లలో భారీ చోరీ..

**షట్టర్ పగులగొట్టి సుమారు రూ. 50 లక్షల విలువ చేసే కాటన్లు మాయం**

**సిసి ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు**

**జడ్చర్ల, అక్టోబరు 20 ప్రభాతవార్త :** జడ్చర్లలోని ఓ గోడౌన్‌లో రూ. 60 లక్షల విలువ చేసే వస్తువులను చోరీ చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జడ్చర్ల మున్సిపాల్టీలోని శ్రీరామ్‌నగర్ కాలనీలోని ఐటిసి గోడౌన్‌లో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు షట్టర్ తాళాలను పగులకొట్టి లోపలికి చొరబడ్డారు. తమవెంట తీసుకువచ్చిన వాహనంలో సిగరెట్ కాటన్‌లను లోడ్ చేసి అక్కడి నుండి పరారయ్యారు. ఆదివారం తెల్లవారుజామున పక్కషాపు యజమాని గురించి గోడౌన్ యజమానికి సమాచారం అందించాడు. గోడౌన్‌కు చేరుకున్న యజమాని చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు గోడౌన్‌కు చేరుకుని కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నారు. చోరీకి సంబంధించిన సిసి కెమెరాలో రికార్డు అయినట్లు పోలీసులు గుర్తించారు. ఒకరోజు ముందే సుమారు 60 లక్షల విలువ చేసే సిగరెట్టు కాటన్‌లను గోడౌన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్నామని ఒకటే రోజులో చోరీ జరిగి సుమారు రూ. 50 లక్షల విలువ చేసే సిగరెట్ కాటన్లు చోరీ కావడం ఆందోళన కలిగిస్తుందని యజమాని చెప్పాడు. అయితే గోడౌన్‌లో అంత లక్షల విలువైన కాటన్‌లు ఉన్న సమాచారం తెలిసిన వారే ఈ ఉదంతానికి పాల్పడి ఉంటారని యజమాని అనుమానం వ్యక్తం చేస్తున్నాడు. సిసి ఫుటేజ్‌లో కూడా అంత రికార్డు కావడంతో త్వరలోనే దుండగులను పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

## తిరుచ్చివాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు

**-అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం**

**దేవరకద్ర, అక్టోబరు 20 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధ మంత్రాలు, భక్తుల హరినామ శ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.



**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత జిల్లాలో పర్యటించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్

## కఠోర శ్రమతో ఉన్నతస్థాయి ఎదిగిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాస్ శెట్టి

**వనపర్తి, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కఠోర శ్రమ ఉంటే ఎంతటి స్థాయికి అయిన వెళ్ళగలమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాస్ శెట్టి అన్నారు. ఎస్.బి.ఐ చైర్మన్ తన స్వంత జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత మార్కెట్ యార్డ్‌లోని గణేష్ ఆలయంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు, రవి డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్‌కర్నూల్ కలక్టర్ బదావత్ సంతోష్, గద్వాల కలెక్టర్ బీ.ఎం సంతోష్, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకేలు శాలువాతో సత్కరించారు. అనంతరం ఎస్బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాస్ శెట్టి వనపర్తి జిల్లాకు వచ్చిన నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని కళ్యాణ్ సాయి గార్డెన్స్‌లో ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినియోగదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు సైకిల్స్ అందజేత కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద ఎస్బిఐ తరపున వనపర్తి జిల్లా కేంద్రంలోని జడ్పి హై స్కూల్ (బాలికల)కు చెందిన 50మంది విద్యార్థినిలకు సైకిల్స్ పంపిణీ చేశారు. ఎస్బిఐ సంజీవని క్లినిక్ ఆన్ వీల్స్ కార్యక్రమం కింద ఇంటి వద్దకే వైద్య సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గద్వాల జిల్లా గట్టు మండల ప్రాంతానికి ఈ సేవలను ప్రారంభించారు.

**పీఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత**
పీఎం విశ్వ కర్మ యోజన కింద జిల్లాలో 185 మంది లబ్ధిదారులకు రూ.1.47 కోట్ల విలువైన చెక్‌తో పాటు రుణ మంజూరు పత్రాలను అందజేశారు. ముద్ర రుణ పథకం కింద 50 మంది లబ్ధిదారులకు రూ.50లక్షల విలువైన చెక్ అందజేశారు. స్వయం సహాయక సంఘాలకు రూ.31.96 కోట్ల విలువైన రుణాలకు సంబంధించిన చెక్కును అందజేశారు.


స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ సన్మానిస్తున్న ఎంపీ మల్లురవి ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**సామాజిక బాధ్యతలు నిర్వహించడంలో ఎస్బిఐ ముందుంటుంది**
ఎస్బిఐ చైర్మన్ మాట్లాడుతూ కఠోర శ్రమ ఉంటే మనం దేశంలో ఎంతటి స్థాయికి అయిన వెళ్ళగలమని , అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. సామాజిక బాధ్యతలు నిర్విర్తించడంలో ఎస్బిఐ ఎప్పుడు ముందజలో ఉంటుందని అన్నారు. ఎస్బిఐ ఫౌండేషన్ తరపున ఒక సంవత్సరంలో తాము దేశంలో 1000 ప్రభుత్వ పాఠశాలలు స్కూల్స్, 1000 పీహెచ్సీలని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద తెలంగాణ వ్యాప్తంగా కార్యక్రమాలు చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. వనపర్తి జిల్లాలో ఎస్బిఐకి 55 శాతం బ్యాంకు డిపాజిట్లు ఉన్నాయన్నారు. వనపర్తిలో ఎస్బిఐకి 45శాతం మార్కెట్‌షేర్ ఉందన్నారు. పీఎం విశ్వకర్మ లోన్స్ ఇవ్వడంలో ఎస్బిఐటీ దేశంలోనే 3వ స్థానంలో ఉంది అన్నారు.

**చల్లా ఎస్బిఐ చైర్మన్ కావడం తెలుగు వారికి గర్వకారణం: చిన్నారెడ్డి**
దేశంలోనే అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చైర్మన్‌గా మన తెలుగు వ్యక్తి అందవులోను మన పాలమూరు వ్యక్తిచల్లా శ్రీనివాస్ శెట్టి నియామకం కావడం మనకు ఎంతో గర్వకాణం అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. సీఎస్ఆర్ కింద జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని చిన్నారెడ్డి కోరారు. రాజు గారి కోటను పునరుద్ధరణ చేసి, ప్రస్తుతం కొనసాగుతున్న పాలిటెక్నిక్ కాలేజ్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ హబ్ గా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు.

**శ్రీనివాస్ శెట్టికి తెలుగు ప్రజలు తరపున అభినందనలు : మల్లు రవి**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చైర్మన్ గా మన తెలుగు వ్యక్తి, చల్లా శ్రీనివాస్ శెట్టి నియామకం కావడం మనకు ఎంతో గర్వకారణం అని ఎంపీ మల్లు రవి కొనియాడారు. అయన మరింత అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సీఎస్ఆర్ కింద నాగర్‌కర్నూల్ జిల్లాలో గిరిజన ప్రాంతానికి క్లినిక్ ఆన్ వీల్స్ తో పాటు వనపర్తి, గద్వాల జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు రాష్ట్ర ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ నిరుపేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తా...

## - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రతి వ్యక్తికి దక్కాలి... - నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నదే తన ఉద్దేశ్యమని, ప్రతి వ్యక్తిని ఆర్థికంగా అభివృద్ధి పర్చాలన్నదే తన లక్ష్యమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్, స్థానిక శాసనసభ్యులు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, గద్వాల అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల అధికారులు, బ్యాంక్ అధికారులతో ఈ నెల 22న నాగరగ్‌కర్నూల్ పట్టణంలో చేపట్టనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అవగాహన సదస్సు పై నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక రకాల పథకాలను ప్రజలకు నిరుద్యోగ యువతీ, యువకులకు చేరువ చేసే దిశగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాన్ని ఈ నెల 22న నాగర్‌కర్నూల్ పట్టణంలోని తేజా కన్వెన్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ మరియు ఎంఎస్ఎంఈ, వివిధ బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొంటారని, ప్రభుత్వాలు అందించే పలు పథకాలకు సంబంధించిన రుణాల మంజూరు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు లాంటి విషయాలను వివరిస్తారని తెలిపారు. నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే అవగాహన సదస్సు మోడల్ సదస్సులు ఉంటాయని ఎంపీ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో జరగనున్న అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా అధికారులు చూడాలన్నారు. అన్ని వర్గాల యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పించే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలియజేశారు. డిగ్రీ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడటానికి ఒక మైలురాయిగా ఈ అవగాహన సదస్సు నిలుస్తుందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

కార్యక్రమంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జోనల్ అధికారి శ్రీనివాస్, సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ అవార్డు ఎన్జీఓ అధ్యక్షులు వెంకట్, నాగర్‌కర్నూల్ డీఆర్‌డీఎ చిన్న ఓబులేష్, డీఈఓ గోవిందరాజులు, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రామ్‌లాల్, డీఆర్‌డీఓ ఉమాదేవి, ఎల్‌డీఎం శ్రీనివాసులు, కెనార బ్యాంక్ జనరల్ మేనేజర్, పి.శ్రీనివాస్, నల్లబాబు, ఆర్‌సీఓలు తదితరులు ఉన్నారు.

# రైతుబంధు పేరుతో పదేండ్లు రాష్ట్రాన్ని లూటీ అయింది..

**రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి**

కొత్తకోట అక్టోబర్ 20 ప్రభాతవార్త : రైతుబంధు పేరుతో పదేండ్లు రాష్ట్రాన్ని లూటీ చేసింది మీరు కాదా అని, రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వ హాయంలో చిన్న సన్న కారు రైతులకు అందవలసిన పంట పెట్టుబడిని వారి హాయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు ఎంపీపీలు జెడ్పిటిసిలు ఒక్కొక్కరు బీడు పడ్డ వందల ఎకరాల భూములకు రియల్ ఎస్టేట్ భూములకు లక్షల రూపాయలు తీసుకొని సొమ్ము చేసుకోని పదేండ్లు రాష్ట్రాన్ని రైతుబంధు పేరుతో దోచుకొని లూటీ చేసి ఇవాళ ధర్నాలు నిరసనలు చేయడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు సార్లు ఎన్నికల ముందు బూటకపు మాటలతో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి పది సంవత్సరాలైనా రుణమాఫీ చేయలేక చేతులెత్తేసి వాయిదాల మాఫీ చేసి వడ్డీలకు వడ్డీలు కట్టి రైతుల నడ్డి విరిసిన మీరు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతుల ఆగ్రహానికి గురి అయిన మీరు నమ్మని నిరసనలు చేసినంత మాత్రాన రైతులు నమ్మడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిజమైన పంట వేసిన రైతుకే సాగు చేస్తున్న భూములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం కోసం జాప్యం జరుగుతుంది తప్ప రైతుబంధు పేరుతో బురద జల్లి రాజకీయ ప్రయోజం పొందాలని చూస్తే సహించమని హెచ్చరించారు. రైతులకు రైతు భరోసా ఇవ్వడానికి ప్రభుత్వం కొత్తగా నిబంధనలు రూపొందిస్తుందని చెప్పారు. గత 10 ఏండ్లు అకాల వర్షాలకు పంట నష్టపోతే పంట భీమా ఒక్క రూపాయి కూడా రైతులకు ఇవ్వని దుర్మార్గులు బీఆర్ఎస్ నాయకులు అని విమర్శించారు. అధికారం పోయిందని ప్రతిపక్ష పార్టీ నేతలు సోయ లేకుండా మాట్లాడుతూ రైతులకు వచ్చే రాయితీలను అన్ని రద్దుచేసి పదేళ్లపాటు రైతుల గురించి మాట్లాడని వారు ఇవాళ రైతుల జపం చేస్తున్నారని తెలిపారు. అసలె బీఆర్ఎస్ నాయకులకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని వారి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ ఖరీఫ్ నుంచే రైతులు సాగుచేసిన సన్న రకం దాన్యం కు 500 బోనస్ అమలు చేయడం ఈ ఖరీఫ్ సీజన్ నుండే ప్రతి రైతు పంటకు పంట భీమా పథకం ప్రభుత్వమే ప్రీమియం చెల్లించడం జరిగిందని తెలిపారు. ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా డిసెంబర్ 9 కల్లా సంకేతిక కారణాల వలన తప్పిదాల వల్ల రుణమాఫీ కానీ రైతులకు రుణామాఫీ అవుతుందని తెలిపారు. రైతులకు రైతుబంధు పేరు చెప్పి రైతులకు వచ్చే రాయితీలను అన్ని రద్దు చేసి అన్ని రోగాలకు జింద దిలిస్మాత్ మాదిరిగా రైతులను ఇబ్బందులు పెట్టి ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టాలని విచిత్రమైన కలలుగంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జెసిపి రాములు సాగర్, రాములు యాదవ్ పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వేముల శ్రీనివాస్ రెడ్డి

# రైతులను మోసం చేస్తే అధోగతే...

**పాన్‌గల్ అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కడం కోసం సాధ్యం కానీ హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష రాములు అన్నారు. ఆదివారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ మామిరెడ్డిపల్లి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏడాదికి రెండుసార్లు రైతుబంధును రైతుల ఖాతాల్లో జమ చేసేదని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందన్నారు. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసిందని లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ సర్కార్ పూర్తి చేయకపోవడంతో లక్షలాది మంది రైతులు మోసపోయారన్నారు. సంబంధిత మంత్రి రైతు భరోసా వేయలేమని అనడం విడ్డూరమన్నారు. మీ చేతగానీ తనంతో రైతన్నలతో మోసం చేస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ కాలయాపన చేస్తున్నారని గత ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు. మేము రూ 15 వేలు ఇస్తామన్నా సిపాయి ఎక్కడ అని ప్రశ్నించారు. రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదన్నారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసా లోనూ దగాచేస్తుందన్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ను వదిలేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటయ్య నాయుడు , శేఖర్ నాయక్, రాజేశ్వర్ రెడ్డి వీరసాగర్ శివారెడ్డి తో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.


ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..


ఆర్థిక సహాయం అందిస్తున్న మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు

**ఇటిక్యాల, అక్టోబరు 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోదండపురం గ్రామంలో ఎరుకలి సుధాకర్ కుటుంబ సభ్యులు గుడిసెలో నివసిస్తున్నారు. ప్రమాదవశాత్తు గుడిసె కాలిపోగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ అధికారులతో పంచనామా నిర్వహించారు. ప్రమాదంలో ఫర్నీచర్ కాలిపోయిందని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ తనవంతుగా రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, నరసింహులు, తిరుపతి, పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులను

## విడుదల చేయాలి..

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన**

**తెల్కపల్లి, అక్టోబరు 20 ప్రభాతవార్త :** వానాకాలం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆదేశంపై ఆదివారం మండల బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చి రైతులను ప్రజలను మభ్యపెట్టి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చకపోవడం విడ్డూరమని, ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతులకు రైతుభరోసా ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. మండల పురవీధుల గుండా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను ఊరేగింపు నిర్వహించి అనంతరం నెహ్రూ చౌరస్తాలో దగ్ధం చేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసిలు ఆర్.రమేష్, లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్‌లు వెంకటరెడ్డి, శైలజ భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, శృతి విష్ణు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ఎంపిటిసిలు, మండల పార్టీ నాయకులు కె. లక్ష్మారెడ్డి, మాధవరెడ్డి, ఆర్.కృష్ణయ్య, పర్వతాలు, బాలు, సృజన, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు